కర్నూలు | నంద్యాల వార్త

7 మార్చి , 2025 శుక్రవారం పేజీలు 4

అత్యంత భక్తిశ్రద్ధలతో.. విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం

నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త:
మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో విగ్రహాల ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం సర్పంచ్ రవియాదవ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉదయం వృషభ శుభ పుష్కరాంశము నందు యంత్ర ప్రతిష్టావనలు, విగ్రహాల ప్రతిష్టావనములు, కళాన్యాసం, ప్రాణ ప్రతిష్ట,కూష్మాండబలిదానం,పూర్ణాహుతి, కలశోధ్వాసనం అంతరం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీశ్రీ గణపతి సహిత శ్రీలక్ష్మీసత్యనారాయణ స్వామి, శ్రీసీతాలక్ష్మణ హానుమ సమేత శ్రీరామచంద్రస్వామి, హానుమత్ ధ్వజ, వృషభ ధ్వజ. ఆలయ శిఖర సహిత శ్రీవీరాంజనేయస్వామి, శ్రీరాధాకృష్ణ, వీరబ్రహ్మేంద్ర స్వాముల ప్రతిష్టా మహోత్సవం కన్నుల పండుగల జరిగింది. ఈ

సంధర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపిఇ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వేలాధి పాల్గొని స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్తానిక నాయకులు పర్యవేక్షించారు.

మంత్రి నారా లోకేష్ కృషి వల్లే ఏపీకి ఉక్కుపరిశ్రమ

- రాష్ట్ర మంత్రి టీజీ భరత్

కర్నూలు హాస్పిటల్, మార్చి 6, ప్రభాతవార్తః
రాష్ట్రలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికి తెలియాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రినారా లోకేష్ కృషివల్ల రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో పేరుగాంచిన అర్సిలర్‌మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ పరిశ్రమ రాబోతుందన్నారు. రూ.1,47,162 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో (ఒకటవదశలో 61,780 కోట్లు రెండవ దశలో రూ.85,382 కోట్లు) ఈపరిశ్రమ ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈపరిశ్రమ ద్వారా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. 17.8 ఎంటిపిఏ సామార్థ్యంతో రెండు దశల్లో ఏకీకృత ఉక్కు కార్మాగారాన్ని ఏర్పాటు ఇచేస్తారన్నారు. అప్పట్లో ఒరిస్సాలో పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన వారికి ఉంది అన్నారు. 2019లో దావోస్‌లో వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో మంత్రి నారా లోకేష్ ఆదిత్యమిట్టల్‌ను కలిసి పరిశ్రమను ఏపీలో పెట్టాలన్నదానిపై చర్చించినట్లు మంత్రి టీజీ తెలిపారు. 2019లో ప్రభుత్వం మారడంతో ఏపీలోపరిశ్రమ పెట్టాలని ప్రభుత ్వం కోరినా అది జరగలేదన్నారు. తీరా మళ్లి ఇప్పుడు తమప్రభుత్వం రావడంతో ఒకే ఒకజూమ్ కాల్‌లో లోకేష్ ఆదిత్యమిట్టల్‌తో మాట్లాడి ఏపీలో పరిశ్రమలు పెట్టెలా ఒప్పించారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఇటీవల జరిగిన దావోస్ సదస్సులో కూడ ఏపీని బాగ ప్రమోట్ చేశామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు మంత్ర నారా లోకేష్‌తోకలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టెందుకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించినట్లు మంత్రి తెలిపారు.

గోదావరి జలాలతో.. కరువు రహిత రాయలసీమ..!

- నదుల అనుసంధానంతో కరువు రహిత ఆంధ్రప్రదేశ్
- గోదావరి జలాలు భానకచర్లకు తీసుకురావడమే ముఖ్యమంత్రి జీవితాశయం
- గోదావరి భానకచర్ల ప్రాజెక్టుపై రాయలసీమ ప్రజలు, పలువురు నాయకుల హర్షం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 40 సంవత్సరాల క్రితం రాయలసీమ తాగునీటికి ఎంతో ఇబ్బందులు పడిన పరిస్థితి ఉండేది. రాయలసీమ ప్రాంతంలో తాగునీటికి సైతం వేసవి కాలంలో భూగర్భజలాలు ఇంకిపోయి చాలఇబ్బందులు పడిన పరిస్థితులు ఉండేవి. మొట్టమొదటి సారిగా నందమూరి తారక రామారావు 1983లో ముఖ్యమంత్రి అయ్యాక కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్న తెలుగుగంగ ప్రాజెక్టును అమలు పరిచి కృష్ణా జలాలను మద్రాసుకు తాగునీటి నిమిత్తమై తెలుగుగంగను ప్రారంభించారు. మొదటి మద్రాసుకు తాగునీటి కొరకు ప్రాజెక్టు చేపట్టినప్పటికిని రాయలసీమ జిల్లాలకు ఈతెలుగుగంగ ఓ వరంలా మారింది.

గోదావరి జలాలను భానకచర్ల రెగ్యులెటర్ ద్వారా రాయలసీమ జిల్లాలతో పాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారు. ఈప్రాజెక్టు అమలు కొరకు కేంద్ర ప్రభుత్వం ముందర ముఖ్యమంత్రి ఉంచిన పరిస్థితి ఉంది. ఈప్రాజెక్టు ద్వారా 7.5 లక్షల ఎకరాలకు కొత్తగా ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉంది. 80 వేల ప్రజలకు త్రాగునీరు కూడ అందించే అవకాశం ఉంది. అలాగే ఈప్రాజెక్టు ద్వారా పరిశ్రమలకు 20 టిఎంసిల నీటిని అందించే అవకాశం ఉంది. ఈప్రాజెక్టు అమలైతే గోదావరి జలాలను గొళ్లాపల్లె వద్ద 150 టిఎంసి సామర్థ్యం గల జలాశయాన్ని నిర్మించి అక్కడి నుండి గోదావరి జలాలను భానకచర్లకు తీసుకురావడం జరుగుతుంది. తద్వారా ప్రతిరోజు 2 నుండి 3 టిఎంసిల నీటిని భానకచర్లకు తీసుకువచ్చి రాయలసీమ జిల్లాలకు అందించే అవకాశం ఉంది. ఈప్రాజెక్టు సఫలీకృతం అయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది.

పాములపాడు రూరల్, మార్చి 6, ప్రభాతవార్తః
తెలుగుగంగ దా ్వరా 5.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అంతేకాక రాయలసీమ జిల్లాలకు తాగునీరు కూడ ప్రాజెక్టు ద్వారా అందించడం జరుగుతుంది. నంద్యాల జిల్లాలోని వెలుగోడు జలాశయం 16 టిఎంసిల సామర్థ్యంతో తెలుగుగంగ ప్రాజెక్టు కిందనే నిర్మించడం జరిగింది. తద్వారా వెలుగోడు మండలం నుండి కిందిప్రాంత రైతులకు సాగునీరు అందుతుంది. అయితే...ఎగువప్రాంతం అయిన మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో తక్కువ వర్షపాతాలు నమోదు అయినప్పుడు ఆ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులు నిండి అధికంగా పారే కృష్ణా జలాలు తెలుగు రాష్ట్రాలకు రావాల్సి ఉంటుంది. ఒకవేళ వర్షపాతం తక్కువగా నమోదు అయినప్పుడు రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలు అంతంత మాత్రమే రావడం జరుగుతుంది. తద్వారా ఈ ప్రాంతాలకు నీరు అందక సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు పడేపరిస్థితి కూడ లేకపోలేదు. ఈసమయంలో...

• వివరాలు 2లో

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో.. జరిగేందుకు అన్ని చర్యలు

- జిల్లాలో 69 సెంటర్‌లలో ఇంటర్మీడియేట్ పరీక్షలుజిల్లా కలెక్టర్

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్తః
జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. గురువారం ఉదయం స్థానిక ఉస్మానియా కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియేట్ పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్ాడుతూ జిల్లాలో మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షల కోసం 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత ్సరం ఇంటర్‌పరీక్షల్లో 45,325 (మొదటి సంవత ్సరం 23,098, ద్వితీయ సంవత ్సరం 22,227) మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లను, పోలీస్ బందోబస్తులను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టరు తెలిపారు.

కారు చౌకగా కొట్టేస్తున్న సోలార్ కంపెనీలు..!

- రైతులు తమ భూముల పై హక్కులు కోల్పోకండి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



ఆలూరు రూరల్, మార్చి6, ప్రభాతవార్త: ఆలూరు ప్రాంతంలో సోలార్ కంపెనీలు రైతుల భూములు కొనుగోలు పేరిట దగా చేస్తున్నాయని ఏపీ రైతు సంఘం కార ్యదర్శి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం స్తానిక జ్యోతిబసు భవనంలో సోలార్ కంపెనీల అక్రమాలు అరికట్టాలని, కౌలు అగ్రిమెంట్లు రద్దు చేయాలని కోరుతూ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ కంపెనీలు ఏడాదికి ఎకరాకు రూ.30వేలకు లీజుకు తీసుకుంటామని లేదా ఎకరాకు రూ.5.25లక్షలకు కొనుగోలు చేస్తామని ఏజెంట్ల ద్వారా రైతులను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేస్తునా ్నరన్నారు. పంటలు పండడంలేదని, చౌడు భూములని విత్తనాలకు కూడా గిట్టుబాటు కావడంలేదని వివిధ కారణాలతో కొంత మంది రైతులు భూములు అమ్మేందుకు సిద్ధపడుతున్నట్లు తెలిసిందన్నారు. రైతులు తొందరపడి సోలార్ కంపెనీలకు మీ భూములు లీజుకుగాని అమ్మకంకాని చేయవద్దని మీ పిల్లల బంగారు భవిష ్యత్తు నాశనమవుతుందని తెలియజేశారు. ఐదు ఎకరాల భూమిలో విద్యుత్ ఉత్పత్తి ద్వారా సోలార్ కంపెనీకి సంవత్సరానికి రూ.75లక్షల నుండి రూ.80లక్షల వరకు ఆదాయం పొందితే రైతులకు మాత్రం ఐదెకరాలకు లీజు కింద కంపెనీ రూ.1.50లక్షలు మాత్రమే ఇస్తుందన్నారు. రైతుల న్యాయమైన డిమాండ్లకు ఒప్పుకుంటేనే సోలార్ కంపెనీకి ఏర్పాటవుతుందని లేకపోతే కంపెనీ మోసం ఎండగట్టి రైతులను ఏకం చేసి పోరాడుతామన్నారు. అనంతరం రైతులతో కలిసి నినాదాలు చేస్తూ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి నిరసన వ్యక్తం చేసి సోలార్ కంపెనీ మోసాల నుంచి ప్రభుత్వం జోక ్యం చేసుకుని 2013 భూ చట్టం ప్రకారం రైతులకు పరిహారం ఇప్పించాలని తహసీల్దార్ గోవింద్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు, ఆస్పరి, హోళగుంద, పత్తికొండ, హాలహర్వి మండలాల రైతు సంఘం కార్యదర్శులు, సీఐటీయు సీనియర్ నాయకులు నారాయణస్వామి, హనుమంతు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త:
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం డిఇఓ మండల పరిధిలోని కొణిదేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంధర్శించి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ నెల 17 నుండి ప్రారంభమవుతున్న పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, ఆరోగ్యం, ఆహారం పట్ల తీసుకోవలసిన ముఖ్యమైన అంశాలను ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం ల్యాబ్‌ను, క్రీడా మైదానాన్ని పరిశీలించి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.సుభాన్, ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డిఆర్‌ఓ సి వెంకటనారాయణమ్మ

: మహిళా దినోత్సవం ఆటల పోటీలు
కర్నూలు, మార్చి 06, ప్రభాతవార్త :
సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సునయన ఆడిటోరియం మైదానం లో "మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఏపీ జెఎసి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళా క్రీడలను జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాలలో రాణించాలని ఇప్పటికే మహిళలు ఉత్సాహంగా అన్ని రంగాలలో పనులు చేస్తూ వారి

ప్రతిభను చూపుతున్నారన్నారు. మహిళలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి క్రీడల్లో పాల్గొని వారి ప్రతిభను కనపరచాలన్నారు. శనివారం ఘనంగా నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పునస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణంలోని సునయన వెనుక భాగమున ఉన్న మైదానంలో నిర్వహిస్తున్న క్రీడలలో కలెక్టరేట్ లోని వివిధ శాఖలలో విధులు నిర్వహించే దాదాపు 150 మంది మహిళలు టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, షటిల్, త్రో బాల్, టగ్ ఆఫ్ ఫర్, షాట్ పుట్, షటిల్ తదితర క్రీడల్లో పాల్గొన్నారు ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని డిఆర్ఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వజన ప్రభుత్వ వైద్యశాల ఏవో సింధు సుబ్రహ్మణ్యం,"మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ యాని ప్రతాప్, ప్రెసిడెంట్ దీప, ఏపీ జెఎసి అమరావతి ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ సహారాబాను, జనరల్ సెక్రెటరీ సి పద్మావతి, ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సరస్వతి, కలెక్టరేట్ లోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం దొంగలు అరెస్టు

ఫోటో 6, ఎన్‌డిఎల్ 14ః ఏటీఎం నిందితుల అరెస్టును చూపుతున్న జిల్లా ఎస్పీ

కల్లూరు, మార్చి 6, ప్రభాతవార్తః కర్నూలు నగర శివారులో బ్యాంకు అఫ్ బరోడాకు చెందిన ఏటీఎం మిషన్ దొంగతనంకు పాల్పడిన నలుగురు నిందితులను ఎట్టకేలకు పోలీసులు చేధించి అరెస్తు చేశారు. వివరాల్లోకి వెళ్లితే ఉలిందకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏటీఎం దొంగతనానికి ప్రయత్నానికి ప్రయత్నించిన నిందితులైన హర్యాన రాష్ట్రానికి చెందిన షాహిద్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, జంసాద్ ఖాన్ షావ్కర్ ఖాన్ వివరాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. గతనెల 24న ఏటీఎం సెంటర్‌పై దొంగలు షేట్‌ను ఒక టోయింగ్ వాహనంతో బలవంతంగా లాగి లోపల ఉన్న ఏటీఎం మిషన్‌కు తాళ్లు కట్టి బయటకు లాక్కొని పోవడానికి ప్రయత్నిస్తుండగా గ్రామ యువకులు గమనించిపోలీసులకు సమాచారం అందించిన విషయంవిధితమే. కేసు దర్యాప్తుచేపట్టిన పోలీసులు ఏటీఎంల వద్ద సీసీ టివి పుటేజిలను, నేరస్థుల యొక్క కదలికలను గుర్తించి టోయింగ్ వాహనంపైన లభించిన అధారాలు పరిశీలించి వాటి దా ్వరా నేరస్థులు కర్నూలు నుండి ఒక కంటైనర్ వాహనంలో బెంగుళూరు వైపు పారిపోతుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి ఒకగ్యాస్‌కట్టర్, చిన్న గ్యాస్‌సిలిండర్, రెండు కత్తులు, తాళాలు తెరవడానికి ఉపయోగించే దొంగతాళాలు, మాస్క్‌లు, బ్లౌజులు, కూలింగ్ అద్దాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల్లోకూడ దొంగతనాలు చేస్తున్నట్లు వారు అంగీకరించారు. దోపీడి కేసులను చేధించిన కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్‌ను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

రైతులు ప్రకృతి వ్యవసాయానికి పెద్దపేట వేయాలి

: ఎరువులు, క్రిమిసంహారకమందులకు స్వస్తిచెప్పాలి
- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి
జిల్లాలోని రైతులు ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేయాలని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో రైతు సాధికారికత సంస్థ-ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకమందుల వినియోగం వల్ల భూమి సారవంతం కోల్పోవడంతో పాటో మానవుల ఆరోగ్యం దెబ్బతింతుందన్నారు. కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ ్బతిని అర్దాంతరంగా జీవితాలు ముగించాల్సి వస ్తుందన్నారు. ఆహారపు అలవాట్లు సక్రమంగా లేకపోతే భావితరాల వారికి అనారోగ్య ఇబ్బందులు తప్పవన్నారు. పూర్వం మట్టిపాత్రల్లో ఆహారపదార్థాలు వండేవారన్నారు. ప్రస్తుతం ప్రెషర్‌కుక్కర్లలో వండటంం వల్ల సంబంధిత మెటల్ ఆహారప దార్థాల్లో చేరి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల ద్వారా శారీరకధృఢత్వంతో పాటు అనారోగ్యానికి దూరంగా ఉండవచ ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయంలో శ్రమ ఉన్నప్పటికి తక్కువ పెట్టుబడిఇతో పంటలు పండించుకోవచ్చునన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించే స్థాయికి చేరుకోవాలన్నారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు విలువ జతచేసి మార్కెట్ సౌకర్యం కల్పిస్తే అధికలాభాలు ఉన్నాయన్నారు. రానున్న రోజులో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు బ్రాండింగ్ ఇవ్వగలిగే స్థాయికి రైతులు రావాలని సూచించారు. జిల్లాలోని 1633 అంగన్‌వాడీకేంద్రాలు, 86 సంక్షేమ వసతి గృహాల ఆవరణంలో కిచెన్ గార్డులు ఏర్పాటుచేసి ఆకుకూరలు పెంచి ఆహారపదార్థా ల్లో వినియోగించేలా చర్యలు తీసుకో వాలని కలెక్టరు ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరి స్తున్న రైతులు బాలమద్దులేటి, పగడం వెంకటేశ్వర్లు, మార్తమ్మలు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో దేశవాళీ వరి విత్తనాల్లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. పిల్లాయి సాంబ, పొంగారు రైస్, మైసూర్ మల్లిక చిట్టి, చిట్టిముత్యాలు, కాలనమ్మ, శివుని సాంబ, తదితర పదిదేశవాళీ విత్తనాల గురించి రైతులకు వివరించారు. జిల్లాలో విలేజ్‌మాల్ ఏర్పాటుచేస్టే అన్నిరకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. అంతకు ముందు కలెక్టరు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ, ఉద్యానవన అధికారి నాగరాజు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి పరమేశ్వరి, కెవికె శాస్త్రవేత్త బాలరాజు, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, వ్యసాయ, అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

హంసవాహనంపై దర్శనమిచ్చిన.. జ్వాలానరసింహస్వామి

- బిగువ అహోబిలంలో ఘనంగా ధ్వజారోహణం
- సూర్యప్రభ వాహనంపై కొలువైన జ్వాలానరసింహస్వామి
- సింహవాహనంపై కొలువైన ప్రహ్లాదవరదుడు

నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి :
అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఎగువ అహోబిలంలో హంసవాహనంపై ఉత్సవమూర్తి జా ్వలానరసింహ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. హంస పాలను, నీటిని వేరు చేసిన తరహాలో భక్తులు మంచి చెడుల్లో మంచి గ్రహించాలని చాటిచెప్పేం దుకు హంసవాహనంపై ఉత్స వమూర్తి కొలువవుతారని ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ తెలిపారు. హంసవాహనంపై కొలువైన ఉత్స వమూర్తిని దర్శిస్తే మంచి చెడుల తేడాను తెలుసుకుని మంచి పనులు చేసి భగవంతుని ప్రీతిని పొంది భక్తులు మోక్షం పొందుతారని ఆగమం చెబుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక అలంకరణలు నిర్వహించి హంసవాహనంలో కొలువుంచిన స్వామిని గ్రామోత్స వంలో భాగంగా ఎగువ అహోబిల ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. చూడ ముచ్చగా ఉన్న హంసవాహనంలో కొలువైన ఉత్స వమూర్తిని దర్శించిన

భక్తులు భక్తిపారవశ్యంలో మునిగి పోయారు. బ్రహ్మోత్స వాల్లో గురువారం దిగువ, ఎగువ అహోబిలాల్లో మధ్యాహ్నం అభిషేకాన్ని ఘనంగా నిర్వహిం చారు. అభిషేకంలో భాగంగా ఎగువ అహోబిల ఉత్స వ మూర్తులు శ్రీదేవి, భూదేవి, జా ్వలా నరసింహస్వామి, దిగువ అహోబిల ఉత్స వమూర్తులు శ్రీదేవి, భూదేవి,

ప్రహ్లాదవరద స్వాములకు పసుపు, గంధంతో ఉష్ణోదకం చేశారు.

2లో

గోదావరి జలాలతో.. కరువు రహిత రాయలసీమ..!

(మొదటి పేజీ తరువాయి) :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిసంవత్సరం గోదావరి జలాలు 2 వేల నుండి దాదాపు 3 వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందని నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని కరువురహిత రాష్ట్రంగాచేసేందుకు కంకణబద్ధులై ముందుకు సాగుతున్న పరిస్థితి ఉంది. అందులో భాగంగా గోదావరి జలాలను భానకచర్ల రెగ్యులెటర్ దా్వరా రాయలసీమ జిల్లాలతో పాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారు. ఈప్రాజెక్టు అమలు కొరకు కేంద్ర ప్రభుత్వం ముందర ముఖ్యమంత్రి ఉంచిన పరిస్థితి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 7.5 లక్షల ఎకరాలకు కొత్తగా ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉంది. 80 వేల ప్రజలకు త్రాగునీరు కూడ అందించే అవకాశం ఉంది. అలాగే ఈప్రాజెక్టు ద్వారా పరిశ్రమలకు 20 టిఎంసిల నీటిని అందించే అవకాశం ఉంది. ఈప్రాజెక్టు అములైతే గోదావరి జలాలను గొళ్లపల్లె వద్ద 150 టిఎంసి సామర్థ్యం గల జలాశయాన్ని నిర్మించి అక్కడి నుండి గోదావరి జలాలను భానకచర్లకు తీసుకురావడం జరుగుతుంది. తద్వారా ప్రతిరోజు 2 నుండి 3 టిఎంసిల నీటిని భానకచర్లకు తీసుకువచ్చి రాయలసీమ జిల్లాలకు అందించే అవకాశం ఉంది. ఈప్రాజెక్టు సఫలీకృతం అయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది.
-ముఖ్యమం త్రి జీవితాశయంః రాష్ట్రముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు నాయుడు 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు గోదావరి జలాలను భానకచర్ల ద్వారా రాయలసీమ జిల్లాలకు అందిస్తే పూర్తిగా కరువు లేకుండా సాగు, త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా కరువురహితసీమగా చెద్దామని భావించి ముందుకు సాగారు. అయితే 2019లో అధికారం కోల్పోవడంతో ఈప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయినప ్పటికి ప్రతిపక్షహోదాలో ఉన్నప్పటికి ప్రతిపక్ష నాయకుడిగా పోతిరెడ్డిపాడు, భానకచర్లను సందర్శించి భానకచర్ల రెగ్యులెటర్ వద్ద ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ సందర ్భంలో గోదావరి జలాలను భానకచర్లకు తేవడం తనజీవితాశయమని తెలిపారు. నాడు ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టును తేవడంతో రాయలసీమకు ఎంతో మేలు జరిగింది. నేడు చంద్రబాబు నాయుడు గోదావరి జలాలను రాయలసీమకు తెచ్చినట్లయితే భవిష్యత్తు తరాలకు సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాయలసీమ రత్నాలసీమ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

హంసవాహనంపై దర్శనమిచ్చిన.. జ్వాలానరసింహస్వామి

(మొదటి పేజీ తరువాయి) :
దిగువ అహోబిలంలో 46వ పీఠాధిపతి శ్రీవణ్‌శఠగోపరంగనాథయతీ ంద్రమహాదేశికన్‌ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం ధ ్వజరోహణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులు శ్రీదేవి, భూదేవి, ప్రహ్లాదవరదస్వాములను ఆలయంలో నుంచి ధ్వజసంభం వద్దకు తరలించారు. ప్రత్యేక అలకంరణల అనంతరం ధ్వజస్థంభానికి సమీపంలో దేశీయ ఆచార్యులు, మొదటిపీఠాధిపతి విగ్రహాలను కొలువుంచి ధ ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ధ్వజసంభం గరుడపీఠం వద్ద తాడును పైకిలాగి ధ్వజపటాన్ని ఎగురవేశారు. అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీవణ్‌శఠగోపరంగనాథయతీంద్రమహాదేశికన్ మండపం వద్ద కొలువై ఉండగా అర్చకులు ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం తరపున అర్చకులు అహోబిలమఠం 46వ పీఠాధిపతిని సత్కరించారు. దిగువ అహోబిలంలో గురువారం సాయంత్రం భేరిపూజలో భాగంగా సకలదేవతలను ఉత్సవాలకు ఆహ్వానిస్తూ భేరిని మోగించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి ఎగువ అహోబిలంలో సూర్యప్రభ, దిగువ అహోబిలంలో సింహవాహన సేవలను నిర్వహించారు. సూర్యమండలంలో సూర్యనారాయణుడిగా వేంచేసి ఉన్న స్వామి వైష్ణవక్షేత్రంలో విష్ణుమూర్తి సాక్షాత్తు సూర్యమండలంలో భగవంతుని ధ్యానం చేస్తే ఎలా ఉంటారో ఆరూపంలో సూర్యప్రభవాహనసేవలో కనిపిస్తారని దేవస్థానం ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ తెలిపారు. సింహం అడవికి రాజని, సింహవాహనంపై ప్రహ్లాదవరదస్వామిని దర్శించిన భక్తులు రాజు వలె సఖల సౌఖ్యాలను పొందుతారనేది విశ్వాసమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అహోబిలమఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, రక్షాబంధన భట్టార్‌క్రీదాంబిభార్గవన్ లక్ష్మీనరసింహన్‌స్వామి, ఎగువ అహోబిలం మణియంధర్, అడ్మినిస్ట్రేషన్ సుదర్శనస్వామి, తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శారదాకళాక్షేత్ర అగ్రహారం, కంఒంత్తపేట వారి కూచిపూడినృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.
అహోబిలంలో నేడు: అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎగువ అహోబిలంలో ఉదయం ఉత్సవం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి హనుమంతవాహనం, దిగువ అహోబిలంలో ఉదయం హంసవాహనం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి సూర్యప్రభవాహనసేవలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం, అహోబిలమఠం ప్రతినిధులు తెలిపారు.

స్టేషన్‌లో రాజమండ్రి జేసి హల్ చెల్?

నంద్యాల, మార్చి ,6,ప్రభాతవార్తప్రతినిధి

రాజమండ్రి జిల్లాకు చెందిన జేసి చిన్నరాయుడు నంద్యాల 3 పట్టణ పోలీసు స్టేషన్‌లో హల్ చేల్ చేసినట్లు తెలుస్తోంది. వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన చిన్నరాయుడు అనే వ్యక్తి రాజమండ్రి జిల్లా జేసిగా పని చేస్తున్నారు.అయన కూతురు అదే గ్రామానిక చెందిన బోయ రాజేష్‌నాయుడును ప్రేమవివాహం చేసుకుందనే నెపముతో ఎలాగైనా ప్రేమ జంటను విడదీయాలనే సంకల్పముతో మూడవ పట్టణ పోలీసుల ద్వారా పంచాయతీపెద్దలకు ఒత్తిడి తెచ్చినట్లు సమాచారము.బుదవారము మద్యహ్నానము నుండే 3 టౌన్ పోలీసు స్టేషన్‌లో ఇరువురి పెద్దల సమక్షంలో ప్రేమ జంటకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సమాచారము. అమ్మాయి తల్లి బందువులు మరిము పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చిన అమ్మాయి ఎవరి మాట ఖాతరు చేయలేదని తెలుస్తోంది.అయితే చేసేది ఏమిలేక ఇరువక్షాల పెద్దమనుషుల మద్య ప్రేమ జంట నుండి స్టేట్మెంట్‌తీసుకుని రాత్రికి రాత్రే ప్రేమ జంటను మూడవ పట్టణ పోలీసులు పంపివేసినట్లు తెలిసింది. అయితే కథ సుఖాంతము అయిందని క్షేమంగా ఉండ వచ్చులే అనుకున్న ప్రేమ జంటకు గురువారం తిరిగి నిరాశే ఎదురయినట్లు తెలుస్తోంది. పంచాయితీ పేరుతో అమ్మాయి తండ్రి రాజమండ్రి జిల్లా జేసిత్రీటౌన్ పోలీసుల ద్వారా అబ్బాయి తరుపున పెద్దమనుషులన్ని స్టేషన్‌కు పిలిపించి బెదిరిస్తున్నట్లు సమాచారము.అబ్బాయి తరుపున పెద్దమనిషి శంఖరుపై జేసి బూతు పురాణం పోలీసుల ఎదుటనే బూతు మాటాలతో బెదిరించినట్లు సమాచారము.అబ్బాయి అమ్మాయి మేజరైనా పోలీసులు ఎందుకు అలాగు తండ్రి మాటలు విని వేదిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.అమ్మాయి ఇష్టపూర్వకముగా వస్తే మీ వెంట తీసుకెళ్లండిన తెలిపిన పోలీసులు పోలీసలు తిరిగి ఎందుకు ఇలా చేయాల్సి వస్తుందో మరి. వీటిని చిత్రీకరించడానికి వెల్లిన విలేకర్లపై పోలీసులుప్రతీపంచూపించారు. జేసి కూతురు అయితే ప్రేమ వివాహం చేసుకోకూడదా? దీనిబట్టి చూస్తే డైలాగు ఎక్కడో విన్నట్లు ఉంది కదూ అదేనండి యస్ కరెక్టె ఇడియట్ సినిమాలో రవితేజ డైలాంగు సేమ టూసేమ్ నంద్యాలో రిపీట్ అయినట్లు ఉందోనండియ్?

తెలుగు తమ్ముళ్లల్లో జోష్

– గత నాలుగు రోజుల క్రితం మంత్రాలయాన్ని దర్శించుకున్న నారా లోకేశ్
– ఎమ్మెల్ ్య అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లని నారా లోకేశ్ బహిరంగంగా చెప్పడంతో ఆలూరు తెలుగు తమ్ముళ్లల్లో జోష్

ఆలూరు రూరల్, మార్చి6, ప్రభాతవార్త: ఆలూరు నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్నా ఇటు నాయకులతోపాటు కార్యకర్తల్లో ఎలాంటి ఉత్సాహం లేకుండా పోయిందని కొంత మంది కార ్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఇన్‌చార్జ్‌గా ఓడిపోయిన అభ్యర్థి వీరభద్ర గౌడ్ కొనసాగుతూ వస్తున్నారు. అయితే టీడీపీ ఆనవాయితీ ప్రకారం ఎవరైతే ఓడిపోయారో వారినే ఇన్‌చార్జ్‌గా కొనసాగడం సాగుతోంది. అయితే 2024లో ఆలూరు టికెట్ కొరకు కోట్ల సుజాతమ్మ, వైకుంఠం మల్లికార్జున, వైకుంఠం శివప్రసాద్ పోటీపడగా వీరి ముగ్గురిని కాదని అధిష్ఠానం బీసీ వర్గానికి చెందిన వీరభద్రగౌడ్‌కు మరోసారి అవకాశం కల్పించింది. అయితే ఈ గ్రూప్ తగాదాలతో వీరభద్రగౌడ్ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి పై స్వల్ప తేడాతో ఓడిపోయారు. అయితే రాష్ట్రం మొత్తం కూటమి ప్రభుత్వం గాలి వీచినా ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో మాత్రం ఈ అభ్యర్థులు ఓడిపోవడానికి ప్రధాన కారణం ఈ గ్రూప్ రాజకీయాలేనంటూ కొంత మంది విశ్లేషకులు తెలుపుతున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అవుతున్నా ఇటు కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి పనులు జరగకపోవడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా కూటమి నాయకులంటేనే విలువ లేకుండా అయిపోయిందని ఆందోళన చెందుతూ వస్తున్నారు. అయితే వైకుంఠం శివప్రసాద్ మరియు వీరభద్రగౌడ్ ప్రభుత్వ కార్య క్రమాలు వేరు వేరుగా నిర్వహించడంతో ఆలూరు నియోజకవర్గ కూటమి నాయకులు ఎటు వెళ్లాలో తేల్చుకోలేక కొంత మంది సీనియర్ నాయకులతోపాటు కార్యకర్తలు లోలోనే కుమిలిపోతున్నారు. అలాగే మార్కెట్‌యార్డు, సొసైటీ చైర్మన్ పదవులను ఈ గ్రూప్‌లు ఉండడంతో ఎవరికి కట్టబెట్టాలనేది కూడా అధిష్ఠానానికి తలనొప్పిగా మారిందని అనుకోవచ్చు. అయితే వీటన్నింటిని పక్కనపెట్టి ఓడిపోయినప్పటికి కూడా వీరభద్రగౌడ్ నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు, ఇతరేతర కార్యక్రమాలకు హాజరవుతూ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ వస్తున్నారు. అయితే తన తనయుడు గిరి మల్లేష్‌గౌడ్ తన చదువు, బిజినెస్‌ను మధ ్యలోనే ఆపివేసి తన తండ్రి ఆశయాలతోపాటు ఆలూరు నియోజకవర్గంలో చిరకాల కోరిక నగరడోణ మరియు వేదావతి రిజర్వాయర్ల కోసం తన తండ్రికి వెన్నంటి ఉంటూ ఇటు కార్యకర్తలతోపాటు యువకులను ప్రోత ్సహిస్తూ నియోజకవర్గం మొత్తం సుడిగాలి పర్యటన చేస్తున్నారు. అయితే దీన్ని దృష్టిలో ఉంచుకుని నారా లోకేశ్ కూడా వీరభద్రగౌడే ఇన్‌చార్జ్ అని ప్రకటించారని దీంతో నియోజకవర్గంలోని అధికారులు ఆయనను కలిసి మండలంలోని సమస ్యల పరిష్కారానికి ఆయన దృష్టికి తీసుకువస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికైనా గ్రూప్ రాజకీయాలుమాని గౌడ్ వెంట ఉంటూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తారోలేదో మరి వేచి చూడాలి.

మైపర్‌లో ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మీట్

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్తః నగరంలోని ఏక్యాంపు నందు మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. ఈస్పోర్ట్స్ మీట్ మార్చి 6 నుండి 8 వరకు జరుగుతాయి. స్పోర్ట్స్‌మీట్ ప్రారంభించుటకు కల ్నల్ అలోక్ త్రిపాఠి గ్రూప్ కమాండ్, ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్ కరూ ్నలు వారు కల్నల్ డోనాల్డ్ సైమన్ పీటర్స్ అడి ్మనిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్ కర్నూలు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కల్నల్ త్రిపాఠి మాట్లాడుతూ స్పోర్ట్స్ ఎంతో అవసరమని వ్యాయామంతో కూడిన స్పోర్ట్స్ ఆరోగ్యాన్ని ఫిజికల్‌గా, మెంటల్‌గా ఫిట్‌నెస్ ఇస్తాయని తెలిపారు. ఈకార్యక్రమాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని మంచి వికాసాని ్న పొందాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ పాల్గొని మైపర్ విద్యార్థులే కాకుండా ఇతర సంస ్థల విద్యార్థులు కూడ పాల్గొడం ఎంతో మంచిందని ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్, ప్రిన్సిపాల్ కె మహాలక్ష్మి,వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డా.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిసి బాలికల వసతిగృహా అబివృద్ధికి పూర్వపు విద్యార్థుల ఆర్థికచేయూత

– వార్డెన్‌కు రూ.10వేలు విరాళంగా ఇచ్చిన 1988-89వ బ్యాచ్ పదోతరగతి పూర్వపువిద్యార్థులు

వెల్దుర్తి,మార్చి6,ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని బిసి బాలికల వసతిగృహా అభివృద్ధికి 1988-89వ బ్యాచ్ పదోతరగతి పూర్వపువిద్యార్థులు ఆర్థిక చేయూతను అందించారు.వసతిగృహా వార్డెన్ శైలజ తమ వంతు కృషి చేస్తూ వసతిగృహా విద్యార్థినీలకు అన్ని రకాల మౌలికవసతులు కల్పిస్తున్నారు.దాతలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.వసతిగృహంలో బాత్‌రూంల వెనుక భాగంలో మటిటతో బురదమయంగా ఉండగా ఆ ప్రదేశంలో విద్యార్థినీల సౌకర్యంకై బండపరువు వేయించారు.ఈ విషయం తెలుసుకున్న 1988-89వ బ్యాచ్ పదోతరగతి పూర్వపువిద్యార్థులు గురువారం ఆ వసతిగృహానికి వెళ్లి వార్డెన్ శైలజను మర్యాదపూర్వకంగా కలిసి తమ వంతుగా రూ.10వేల రుపాయల నగదును విరాళంగా ప్రకటించారు.ఓ వైపు వసతిగృహాన్ని అభివృద్ధి చేస్తూ విద్యార్థినీల చదువుపై శ్రద్ధ వహిస్తూ పదోతరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధనకు అవిశ్రాంతంగా శ్రమించి విజయం సాధించిన ఘనత ఆ వార్డెన్‌కు దక్కుతుందని పూర్వపువిద్యారులు అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వపువిద్యారులు వి.యం. హరిసింహానాయుడు,షేక్షావలి,బి.పరమేష్,ఖలీల్‌బాష (జెకె),పెద్దరజాక్,మల్లికార్జునరెడ్డి,ఏ.వి.ప్రసాద్,భారతమ్మ,నాగార్జునచౌదరి తదితరులు పాల్గొన్నారు.

బాలలు ఆరోగ్యంగా ఉంటే భవిష్యత్తులో ఆరోగ్య సమాజం ఏర్పడుతుంది

వెల్దుర్తి,మార్చి6,ప్రభాతవార్త : బాలలు ఆరోగ్యంగా ఉంటే భవిష్యత్తులో ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని కర్నూలు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ అధికారి రఘు అన్నారు.మండలంలోని రామళ్లకోట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఎస్.బోయినపల్లి ఎంపిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాలుగురకాల వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంచార చికిత్స కార్యక్రమ అధికారి రఘు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు.వివిధ కారణాలతో చిన్న వయస్సులో అనారోగ్య సమస్యలు వెంటాడుతుండడం ఆందోళనకు దారి తీస్తుందన్నారు.సాధారణంగా పిల్లలో కనిపించే స్వల్ప అనారోగ్య లక్షణాలు భయంకరమైన వ్యాధులుగా మారకుండా పరీక్షలు నిర్వహంచి మెరుగైన వైద్యసేవలు అందించడం జరగుతుందన్నారు.పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పుట్టిన శిశువు నుంచి 18 ఏళ్ల లోపు వరకు వైద్యపరీక్షలు నిర్వహించి వారిలో ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉచిత వైద్యం అందించే కార్యక్రమాన్ని వైద్యఆరోగ్యశాఖ చేపడుతుందన్నారు. గ్రహణమొర్రి,పెదవి చీలిక,వంకరపాదాలు,నడుము భాగం వద్దలోపం,సంక్రమిక కంటి పొర, గుండెజబ్బులు, పుట్టుకతో వచ్చేచెవుడు,రేటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ,రక్తహీనత,విటమిన్ల లోపం, మేధోపరమమైన అసమానత,వయసుకు అనుగుణంగా మాటలు రాకపోవడం,ఆటిజం,అభ్యసన సమస్యలు,తలసేమియా,డౌన్ సిండ్రోమ్,న్యూరల్‌ట్యూబ్ లోహం సహా ఇతర 30 రకాల ఆరోగ్య సమస్యలు లోపాలు గుర్తించడానికి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భువన తేజ,హెడ్‌మాస్టర్ నాగేంద్ర,సూపర్‌వైజర్ మోహన్,సామాజిక ఆరోగ్య అధికారి జాన్‌పాల్,సచివాలయ ఆరోగ్య కార్యకర్త రాములమ్మ,ఆశా కార్యకర్త,ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడను విజయవంతం చేయండి

– అంగన్‌వాడీవర్కర్లు

వెల్దుర్తి,మార్చి6,ప్రభాతవార్త
ఈనెల10న విజయవాడలో నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఈదమ్మ,హెబ్సిబా,రేణుక,షబానాలు అన్నారు.ఈ సందర్భంగా వారు స్థానిక సిడిపిఓ కార్యాలయంలో గురువారం సూపర్‌వైజర్లు సునీత,సరస్వతిలకు వినతిపత్రం అందించారు.చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతి కోరుతూ ఈ వినతిపత్రం అందజేశామని వారు అన్నారు.గత ప్రభుత్వంలో సుమారు 42 రోజులు న్యాయమైన డిమాండ్ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న సమయంలో అప్పటి ప్రతిపక్ష తెదేపా నాయకులు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.అయితే నేడు తెదేపా,జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తమ సమస్యలు పరిష్కరించలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఈదమ్మ,హెబ్సిబా, రేణుక,షబానాలు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్ధ-2025

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్తః స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్ధ-2025 (మహిళా దినోత ్సవ వేడుకలు) ప్రారంభం అయ్యాయి.ఈప్రారంభ వేడుకలకు మాలవరపు బాల లత, డైరెక్టర్ సిఎస్ఐఐ అకాడమి ఫార్మర్ డిప్యూటి డైరెక్టర్ మినిస్ట్రీ అఫ్ డిఫెన్స్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా బాల లత ప్రసంగంలో స్త్రీ సాధికారతకు పెద్దపీట వేశారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని మహిళలు గొప్ప ఆశయాలను నిర్ణయించుకోవాలని ఆశల కోసం పగలు రాత్రి కష్టపడాలని అందుకు గాను విద్యార్థులు మీరు స్కిల్ ఎంహాన్స్‌మెంట్ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను న్యూ లాంగేజేష్ మరియు కార్పొరేట్ స్కిల్స్ రోజు వారి దినచర్యలో చేర్చుకోవాలని వాటిని రోజు సాధన చేయాలని తద్వారా మీరు గొప ్పస్థాయిలో ఉండగలరని ఇలా చేయడం ద్వారా మీకు ఆకాశమే హద్దుని తెలిపారు. మహిళా దినోత ్సవాన్ని పురష్కరించుకొని ఈకార్య క్రమం చేపట్టడం పట్ల బాల లత సంతోషాన్ని వ్యక్తిపరుస్తు కళాశాల యాజమాన్యాన్ని ప్రిన్సిపాల్ డా.కె ఈ శ్రీనివాసమూర్తిని, అధ్యాపకులను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కెఈ శ్రీనివాసమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డా.జె ఉష శ్రీ ఆధ్వర్యంలో నిర ్వహించబడింది.

ఏపీ జిఈఏ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

కర్నూలు హాస్పిటల్, మార్చి 6, ప్రభాతవార్తః మహిళలకు ఉద్యోగ బాధ్యతలతో పాటు ఆట విడుపులు కూడ అవసరమని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత ్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం ఏపీ గర్నమెంట్ ఎంప్లాయిస్‌అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ ఆటల పోటీల్లో ప్రభుత్వ వైద్యశాల ఉద్యోగులు, మెడికల్ కళాశాల ఉద్యోగులు పాల్గొన్నారు. వీరికి వివిధ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. కార్య క్రమంలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్ సావిత్రి బాయి, బంగీ శ్రీధర్, సురేష్‌రెడ్డి, పవన్, సూపరింటెండెంట్ సునీత, ట్యూటర్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో సెన్‌స ఎగ్జిబిషన్...

– మున్సిపల్ స్కూల్ టీచర్ ఎస్.ఫయాజ్‌ఉద్దీన్

ఆదోనిలీగల్, మార్చి06, ప్రభాతవార్త;
ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామర్‌హైస్కూల్‌లో ఫిబ్రవరి 28 సైన్స్‌డేను పురస్కరించుకున గురువారం ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. వందకు పైగా సైన్స్ ఎగ్జిబిట్‌ను పిల్లలు తయారు చేశారు. నర్సరీ పిల్లల నుంచి పదో తరగతి పిల్లల వరకు ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ స్కూల్ టీచర్ ఎస్.ఫయాజ్‌ఉద్దీన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. నేటి బాలలు తయారు చేసిన ఈ ఎగ్జిబిట్ చాలా బాగుందన్నారు. నేటి పిల్లలు తయారు చేసిన ఈ ఎగ్జిబిషన్ వారిని సైంటిస్టులుగా తయారు చేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.మోహన్‌రావు, కరస్పాండెంట్ హెచ్.రమేష్‌బాబు మాట్లాడుతూ పిల్లలకు ఈ ఎగ్జిబిషన్ చాలా చక్కగా నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థిని అభినందించారు. ప్రతి విద్యార్థి ఒక సి.వి.రామన్ కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రయోగాత్మకంగా విశదీకరించుకుంటూ చదవాలని, అలాంటప్పుడే చదువుకున్నది అర్థమవుతుందన్నారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయులు రంగస్వామి, సైన్స్ ఉపాధ్యాయులు సునీత, ఉమర్‌వలీ, ఇన్‌చార్జి సుశీల, లావణ్య, జయసింహా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

8న జాతీయ మెగాలోక్ అదాలత్..

ఆదోనిలీగల్, మార్చి06, ప్రభాతవార్త; ఈనెల 8వ తేదీన శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని స్థానిక కోర్టులో నిర్వహిస్తున్నట్లు ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ తెలిపారు. గురువారం జడ్జి మాట్లాడుతూ రాజీనే రాజమార్గమని, కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సువర్ణావకాశమని చెప్పారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిని క్రిమినల్ కేసులను, సివిల్ కేసులు, భరణం కేసులు, భార్యాభర్తలకు సంబంధించిన కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వేలం పాటల్లో గ్రామపంచాయితీకి రూ.12,73,000లు ఆదాయం

వెలుగోడు, మార్చి 6, ప్రభాతవార్తః వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీకి గురువారం నిర్వహించిన వేలం పాటల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.3,70,000ల ఆదాయం వచ్చిందని డిఎల్‌పిఓ రాంబాబు అన్నారు. గురువారం గ్రామపంచాయితీ సర్పంచ్ వెల్పుల జయపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటకు డిఎల్‌పిఓ హాజరయ్యారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలోని వారపు సంత, బస్టాండ్, కబేల గత ఏడాది రూ.9,03,000లకు వేలం వేయగా ఈఏడాది రూ.12,73,000లకు వేలం పాట పాడుకోవడం జరిగిందన్నారు. వారపు సంత గత ఏడాది రూ.3,47,000లు కాగ ఈఏడాది అలగనూరు జబివులా రూ.5,79,000లకు పాడగా, బస్టాండ్ గత ఏడాది రూ.4,40,00లకు కాగ ఏడాది ముల్లా మహమ్మద్ సోహేల్ రూ.4,81,000లకు పాడారు. అలాగే కబేలాకు గ ఏడాది రూ.1,16,000 కాగ ఈఏడాది సయ్యద్ సలిముద్దిన్ రూ.2,13,000లకు పాటపాడి దక్కించుకున్నారన్నారు. వేలంపాట దక్కించుకున్న వారు ఏప్రిల్ 1 2025 నుండి 31-03-2026 వరకు గ్రామపంచాయితీ విధించిన రుసుం వసులు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ మురారి, గ్రామ కార్యదర్శి సుంకన్న, సహాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ తరపున నంద్యాల జిల్లాకు ముగ్గురు కెరీర్, మానసిక కౌన్సిలర్లు ఎంపిక

డిఎస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో.. కట్టుదిట్టమైన భద్రత

: బాధ్యతలు చేపట్టిన్నప్పటి నుంచి ప్రముఖుల పర్యటనలపై అనేక సేవలు
: శ్రీశైలం మహాశివాత్రి బ్రహ్మోత్సవాలు గవర్నర్ పర్యటన విజయవంతం

ఆత్మకూరు,మార్చి06,ప్రభాతవార్త: ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో డిఎస్పీ ఆర్.రామాంజినాయక్ బాధ్యతలు చేపట్టిన్నప్పటి నుంచి అన్ని కార్యక్రమాలు ఘన విజయాలే సాధించాయి. ముఖ్యంగా ఆత్మకూరు నల్లమల అటవీ ప్రాంతం సమీపంలో పోలీసుల సేవలు విస్తృతంగా ప్రజలకు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి పర్యటనల నుంచి గవర్నర్ పర్యటనల వరకు అన్ని విజయాలు సాదించారు. ప్రస్తుతం ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో డిఎస్పీ రామాంజినాయక్ అందించిన సేవలపై పాఠకులకు ప్రత్యేక కథనం.. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుశాఖలో సాదారణ బదిలీలలో ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పదవి బాధ్యతలు చేపట్టగానే శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ పర్యటనలను విజయవంతంగా ముగించారు. ఇది జరిగిన వెంటనే జనవరి 7, 8, 9 తేదిలలో ఆత్మకూరు మున్సిపాలిటిలో రాయలసీమ ప్రాంతంలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం చెందిన మైనార్టీల ఇస్తేమా ప్రార్థనాలు కొనసాగాయి. ఈ ప్రార్థనాలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ ఇతర జిల్లాల నుంచి ప్రార్థనాలకు వచ్చిన మైనార్టీ దైవ భక్తాదులకు పోలీసుల సేవలు పెద్దఎత్తున్న అందించారు. ఈ నేపధ్యంలోనే నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆధ్వర్యంలో డిఎస్పీ రామాంజి నాయక్ ప్రత్యేక పర్యవేక్షణ డ్రోన్ కెమెరాలతో కొనసాగించారు. మరోవైపు ఈ ప్రార్థనాలు ముగిసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం పుణ్యక్షేత్రం పరిధిలోని కృష్ణజలాలపై సీప్లేన్ ప్రారంభోత్సవ కార్యక్రమాని డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో ఘన విజయం సాదించారు. అనంతరం కార్తీక మాసంలో శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా మౌళిక సదుపాయాలు కల్పిస్తూ ట్రాఫిక్ జామ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. మహాశివరాత్రి బ్రహోత్సవాల సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నల్లమల అడవి మార్గంలో పాదయాత్రగా వెళ్లే ప్రతి శవ భక్తుడుకి ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పోలీసు సేవలను విస్తృతంగా అందించారు. ఈ నేపథ్యంలోనే శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఒక వైపు మహాశివరాత్రికి భక్తుల తాకిటి అధికంగా ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పర్యటన శ్రీశైలంలో మరో విజయవంతంగా కొనసాగించారు. ఇలా డిఎస్పీ రామాంజి నాయక్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో అని ఘన విజయాలు సాధించి ప్రజలకు ప్రేండ్లి పోలీసు సేవలను అందించారు.

ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో అవినీతి పరులకు సింహా స్వప్నం... డిఎస్పీ రామాంజి నాయక్

ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై ఉక్కుపాదం మోపి అవినీతి పరులకు పోలీసుశాఖలోనే డిఎస్పీ రామాంజి నాయక్ సింహాస్వప్నంగా నిలిచారని చెప్పవచ్చు. ముఖ్యంగా పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో ఎలాంటి అవినీతికి తావులేకుండా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులను మర్యాద పూర్వకంగా గౌరవించి వారి సమస్యలను అడిగి తెలుసుకోని తక్షణమే పరిష్కరించే విదంగా ప్రజలకు పోలీసు సేవలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాత్రి వేళ సమయంలో తరలి పోయో అక్రమ రేషన్ బియ్యం, జూదం, నాటుసారా బెల్టుషాపులు అక్రమ మద్యం వంటి సాంఘిక శక్తులపై రాత్రివేళ సమయంలో గస్తిపట్టి అవినీతి పరులను కటకటాల పాలు చేసిన చరిత్ర డిఎస్పీ రామాంజి నాయక్‌కు దక్కిందని చెప్పవచ్చు. పోలీసుశాఖలో తనదైన శైలిలలో ప్రజలకు ప్రత్యేక సేవలు అందించి అవినీతికి మచ్చలేని అధికారిగా నల్లమల పోలీసు అధికారి డిఎస్పీ రామాంజి నాయక్ అని ఈ ప్రాంత ప్రజలు ప్రశంసలు కురిపించారు.

విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ.

ఆదోని మార్చ్ 6 ప్రభాతవార్త : పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసే 270 మంది విద్యార్థినీలకు గురువారం పరీక్ష ప్యాడ్లు అందించడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, సభ్యులు సునీల్ రెడ్డి, వినోద్ జైన్, భరత్ ష, సాబీర్ భాష, హుస్సేన్ భాషాలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు పదవ తరగతి పరీక్షలకు ముందు సరస్వతి పూజ చేయడం మంచి శుభ పరిణామమని అన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు అందించడం జరిగిందని అన్నారు. పది పరీక్షల్లో గత ఏడాది 15 మంది విద్యార్థినీలు 550 మార్కులు సాధించి హై స్కూల్ కు రాష్ట్ర వ్యాప్తంగా పేరు తీసుకొచ్చారని, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థినీలకు పరీక్షా ప్యాడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం, డిప్యూటీ డీఈవో వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయురాలు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి దక్షణ మండలాధ్యక్షుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ.

ఆదోని మార్చి6 ప్రభాతవార్త : ఇటీవల హృదయ సంభంధమైన అనారోగ్యంతో మధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆదోని పట్టణం దక్షిణ మండలం అధ్యక్షుడు మహాబూబ్ బాషాని కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస మధు హాస్పిటల్ కి వెళ్లి భాషా ఆరోగ్య విషయాలను తెలుసుకొని పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండీ డాక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి భాషా ఆరోగ్య పరిస్థితిని జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ వివరించారు.భాషాకు మంచి వైద్యం అందిస్తున్నందుకు హాస్పిటల్ యాజమాన్యానికి రామకృష్ణ అభినందనలు తెలిపారు.అంతేకాకుండా మహబూబ్ బాషా త్వరగా కోలుకుని మునుపటిలా భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే శక్తిని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ,18వ వార్డు కౌన్సిలర్ చిన్న,యువరాజు, అడ్వకేట్ లోకేష్, రామకృష్ణ, రఘు, సంజయ్, మహేష్ నాయక్, రమేష్ ఆచారి మొదలైన వారు పాల్గొన్నారు.

తాత్కాలికమైన ఆనందం కోసం జైలు పాలు కావద్దు

– నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బి.రాధారాణి

నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి

తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకుని జైలు పాలుకావద్దని నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బి,రాధారాణి సూచించారు. గురువారం నంద్యాల రామక్రిష్ణ డిగ్రీకళాశాల వివేకానంద ఆడిటోరిఇయంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫోక్సో చట్టంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాధారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్నపిల్లలు ముఖ్యంగా 18సంవత్సరాల లోపు పిల్లలు పట్ల లైంగికవేధింపులు, శారీరక వేధింపులు, హింసించడం, అత్యాచారాలు చేయడం, మానసికంగా శిక్షించడం, ఈవ్‌టీజింగ్ వంటివి చేయకూడదన్నారు. 2012లో చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ వచ్చిందన్నారు. 18సంవత్సరాల లోపు పిల్లలపై అఘాయిత్యాలు చోటుచేసుకున్నప్పుడు ఫోక్సో చట్టం క్రింద అరెస్టు చేస్తారన్నార. ఈ చట్టంనకు నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంటు ఉంటుందన్నారు. ఈ చట్టప్రకారం 18సంవత్సరాల లోపు పిల్లలను హింసించడం, పోర్నోగఫీకి వినియోగించడం చేయకూడదన్నారు. పిల్లలకు స్వేచ్ఛాయుత వాతావరణం, న్యాయసంరక్షణ కల్పించడం ఈ చట్టం ఉద్దేశమన్నారు. కళాశాలల విద్యార్థులు సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల తాత్కాలిక అంశాలకు ఆకర్షితులై బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఆవేశంలో నేరాలు చేస్తే జీవితకాలం శిక్షలు అనుభవించే అవకాశం ఉందని రాధారాణి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెబివి.సుబ్బయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎఎస్.ప్రగతిరెడ్డిలు ప్రసగించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి రాధారాణిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.యువిఎస్. కుమార్, డా.లలితాసరస్వతి, మహేష్‌గుగప్తా, హిమబిందు, మురళీధర్, శ్రీకాంత్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అవకాశాల కోసం ఎదురుచూడకండి వాటిని స్వయంగా మీరు సృష్టించుకోండి

– ఆశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా మహిళా శక్తి విజయోత్సవం

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్తః అవకాశాల కోసం ఎదురు చూడకుండా వాటిని మీరు స్వయంగా సృష్టించుకొని కృషి పట్టుదలతో ముందుకు సాగాలని ఆశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పేర్కొన్నారు. ప్రతి ఏడాది నిర్వహించే వేడుకను ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించారు. మహిళల ప్రతిభను గుర్తించి వారు సాధించిన విజయాలను గౌరవించేందుకు ఏర్పాటుచేసిన ఈకార్యక్రమం కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరితంగా జరిగింది. ఈవేడుకకు ముఖ్య అతిధులుగా శౌరిలు రెడ్డి, విజయభారతిలు హాజరయ్యారు. మహిళల సాధికారత పట్టుదల కృషిపై వారు తమ విలువైన అభిప్రాయాలు పంచుకున్నారు. శౌరిలు రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ తన ప్రయాణాన్ని స్వయంగా తీర్చిదిద్దుకోని ధైర్యంగా ముందుకు సాగి విజయాలను స్వంతం చేసుకోవాలని తెలిపారు. విజయభారతి మాట్లాడుతూ ఈరోజు గౌరవించబడుతున్న మహిళలు యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తారు. పెద్దకళలు కని వాటిని సాకారం చేసుకునేందుకు కృషిచేయండి అన్నారు. ఈ ఏడాది వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 12 మంది మహిళలను ఘనంగా సన్మానించారు. ఈవేడుకలో కళాశాల సిఈఓ డా.హరీష్‌కృష్ణ, ప్రిన్సిపాల్ ఆర్ నవీన్, కళాశాల చైర్మన్ ఆశోక్ వర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల మహిళల ఎదుగుదలకు, సాధికారతకు అండగా నిలుస్తు సమాజాన్ని మరింత పురోగతి దిశగా తీసుకెళ్లెందుకు కృషిచేస్తుందన్నారు.

చెత్త నుండి సంపదపై అవగాహన కార్యక్రమం

కల్లూరు, మార్చి 6, ప్రభాతవార్తః కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామపంచాయితీ నందు స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయితీలో మన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం కర్నూలు డివిజన్ పంచాయితీ అధికారి లక్ష్మి కల్లూరు విస్తరణాధికారి జి నగేష్ అధ్వర్యంలో నిర్వహించారు. పంచాయితీరాజ్ కమిషనర్ అదేశాల మేరకు చిన్నటేకూరు ఎస్‌డబ్ల్యుపిసి చెత్త నుండి సంపద గురించి తయారీ కేంద్రం వద్ద ప్రజలకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిపిఆర్‌సి రిసోర్స్ పర్సన్లు జేమ్స్, కృపావరం, కృష్ణారెడ్డి, నాగరాజు, చిన్నటేకూరు గ్రామ సర్పంచ్ లక్ష్మన్న, వెల్దుర్తి విస్తరణాధికారి కె రవి కిశోర్, కల్లూరు, వెల్దుర్తి మండలాల పంచాయితీ కార్యదర్శులు, క్లాప్‌మిత్రులు, షెడ్ మిత్రులు పాల్గొన్నారు.

అన్యమతస్థులు ప్రణాళిక బద్ధంగా హిందూ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్తః అన్యమతస్థులు ప్రణాళిక బద్ధంగా హిందూ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసి తమ అదిపతాన్ని చెలాయించడం కోసం ఇలా పదే పదే హిందూ సమాజంపై దాడులు చేస్తున్నారని విశ్వహిందూ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. ఈనెల 4న రాయచోటిలో ప్రతి సంవత్సరం అనవాయితీగా భక్తిశ్రద్ధలతో జరిగే వీరభద్రస్వామి పార్వేటి ఉత్సవం నిర్ణయించిన రహదారి మీదుగా జరుగుతున్న సందర్భంలో అన్యమతస్థులు పథకం ప్రకారం ఏకపక్షంగా ఉత్సవంపై దాడికి తెగబడడం పట్ల ప్రశాంతంగా జరిగే ఉత్సవం తీవ్రమైన గందరగోళానికి దారితీసిందన్నారు. ఈపరిస్థితి హిందువులకు అవమానంగాను మరియు మనోభావాలపై దాడిగా భావిస్తున్నామన్నారు. దేవతల ఊరేగింపులపై ఎటువంటి అంక్షలు లేకుండా గౌరవప్రదంగా పండుగలు, ఉత్సవాలు జరుపుకునేవిధంగా ప్రశాంతవాతావరణాన్ని కల్పించాలని అధికారులను కోరుతున్నామన్నారు. ఈవిషయంపై రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ల ద్వారా గవర్నర్‌ను కోరుతూ మెమోరాండం ఇస్తామన్నారు.

జాతీయ ఉపాధిహామీ కూలీల సమస్యలపై 12 ధర్నా

– వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పక్కీర్‌సాహెబ్

పగిడ్యాల, మార్చి 6,ప్రభాతవార్త : ఉపాధిహామీ కూలీల సమస్యలపై ఈ నెల 12వ తేదీన విజయవాడలో చేపట్టనున్న ధర్నాలో కూలీలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ ఫిలుపు నిచ్చారు. ఏపి వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో గురువారం పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో జరుగుతున్న ఉపాధిహామీ పథకం కిందచేపట్టిన పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు గోపాల కృష్ణ, వ్యాకాస జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ మాట్లాడుతూ 100రోజులు ఉపాధిపనులు పూర్తిచేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పనిదినాలు సమ్మర్ అలవెన్స్‌ప్లేసిప్పులుపెండింగ్ వేతనాలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2కోట్లమంది పేదలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారనీ, రెక్కాడితేగానీ డొక్కనిండని నిరుపేదలైన పిజీలు డిగ్రీలు చదువుకున్న వారు ఉపాధికూలీపనులు చేసుకుని జీవనయానం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధిచట్టాలకు కూడా తూట్లుపొడుతున్నారన్నారు. పేదల సమస్యలను పరిష్కరించడంలో రాష్ర,కేంద్రప్రభుత్వాలు విఫలం చేందాయనీ ఆరోపించారు. ఊపాధికూలీల సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ పెద్ద ఎత్తున ఈనెల 12వతేదీన విజయవాడలో జరిగే భారీ ధర్నాలో కార్మికులు అత్యధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాకాస నాయకులు జి.శ్రీనివాసులు, జె.కృష్ణ, కే.వెంకటేశ్వర్లు, ఉపాధికూలీలు జయరాముడు, బీరమ్మ, జయలక్ష్మి, నాగేంద్రమ్మ, సాలమ్మ, హైమావతి, లక్ష్మిదేవి, తదితర ఉపాధికూలీలు పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

– సారా వల్ల జీవితాలు ఛిద్రం... – ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్

ఆదోనిలీగల్, మార్చి06, ప్రభాతవార్త; నాటుసారా నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని అలసందగుత్తి గ్రామంలో నవోదయంలో భాగంగా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పర్యటించారు. గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు సారా వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారా తాగడం వల్ల అనారోగ్యాలకు గురవుతారన్నారు. సారా తయారీ, సరఫరా, అమ్మడం, కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సారా వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయన్నారు. పోలీసు కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోరాదన్నారు. ఎవరైనా సారా తయారీకి పాల్పడినా, అమ్మినా అలాంటి వారి సమాచారాన్ని తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి నిర్మాణం కోసం స్థల పరిశీలన

– తెర్నెకల్‌లో స్థల పరిశీలన చేసిన జేసీ, ఆర్డీఓ

దేవనకొండ, మార్చి06, ప్రభాతవార్త; మండలంలోని తెర్నెకల్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం గురువారం జాయింట్ కలెక్టర్ నవ్య స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెర్నెకల్ గ్రామానికి కొత్త ఆసుపత్రి మంజూరయ్యిందని, నిర్మాణం చేపట్టేందుకు గ్రామంలో సర్వేనంబర్ 313 గ్రామ కంఠం 46 సర్వే నంబర్ గల స్థలాలను పరిశీలించామని చెప్పారు. ఇందులో సర్వేనంబర్ 313లో 1.10 స్థలంలో ఆసుపత్రి నిర్మాణం చేపట్టేందుకు అనుకూలంగా ఉందన్నారు. ఆసుపత్రి నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉండి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి వెంకప్ప, ఆర్డీఓ భరత్‌నాయక్, తహసీల్దార్ ప్రసాద్‌రాజు, సర్పంచ్ అరుణ్‌కుమార్, ఆర్డీఓ కార్యాల యపు ఏఓ సుదర్శనం, పంచాయతీ కార్యదర్శి రాముడు, వీఆర్వోలు హనుమాన్, షఫీ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రంగస్వామి రథోత్సవం

పత్తికొండ,మార్చి 6,ప్రభాతవార్త: కొలిచే వారికి కొంగుబంగారంగా, సంతాన వరమిచ్చే దేవుడుగా ప్రసిద్ధికెక్కిన పులికొండ రంగస్వామి రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. దేవదాయశాఖ కార్యదర్శి వీరయ్య ఆధ్వర్యంలో స్వామివారికి కుంకుమార్చన, ఆకు పూజలు, అనంతరం వేద మంత్రోచ్చరణ, భాజాభజంత్రీల మధ్య స్వామివారి కళ్యాయణమహోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు రథంలో ఆశీనులై పురవీధుల గుండా తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

11న తెర్నెకల్‌లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

– తెర్నెకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహణకు చర్యలు

దేవనకొండ, మార్చి06, ప్రభాతవార్త;

మండలంలోని తెర్నెకల్ గ్రామంలో ఈనెల 11వ తేదీన జరగనున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మిచెన్నమాధవస్వామి తిరుణాల సందర్భంగా తెర్నెకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు చొప్పున అందించడం జరుగుతుందన్నారు. కావునా ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 10వ తేదీలోపు టీంల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9491869398, 9603044770 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

8న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా సమస్యల వేదిక

నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త: ఈ నెల 8వ తేదీన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య ఆధ్వర్యంలో స్తానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార (పిజిఆర్ఎస్) వేదిక నిర్వహించబడుతుందని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

14న పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

– కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్త చింతా సురేష్‌బాబు, ఆలూరు ఇన్‌చార్జి వెంకప్ప పిలుపు

దేవనకొండ, మార్చి06, ప్రభాతవార్త; ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దామని ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ మరియు జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకల కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్త చింతా సురేష్‌బాబు, ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్పలు పిలుపునిచ్చారు. గురువారం లక్ష్మీరంగా కళ్యణ మండపంలో నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డీయే కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.25 కోట్లకు పైనే అభివృద్ధి జరిగిందన్నారు. మరో రూ.25 కోట్లు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపారని తెలిపారు. ఎన్‌డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వంపైన, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పైన వైఎస్సార్సీపీ నాయకులు అనవసరంగా విమర్శలు చేస్తున్నారన్నారు. పవన్‌కళ్యాణ్‌పై అర్థం పర్థం లేకుండా వైసీపీ నాయకులు విమర్శలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఎన్‌డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావడంతో జనసైనికులు రెట్టింపు ఉత్సాహంతో సభకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి/బోయ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, కురువ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, జనసేన పార్టీ జిల్లా నాయకులు పీబీవీ సుబ్బయ్య, రాయలసీమ జోన్-2 కార్యక్రమాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బోయ గోవిందు, జనసేన పార్టీ మండల కన్వీనర్ వీరేష్, నాయకులు ఉచ్చీరప్ప, జగదీష్, చంటిబాబు, ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు

– ఈనెల8న రామక్రిష్ణ పిజి కళాశాలలో పురస్కార ప్రదానం
– పురస్కార గ్రహీతలు రజియాసుల్తానా, విజయకుమారి, రత్నలక్ష్మి, వెంకటేశ్వరి, శ్రీదేవి

నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి

అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల8న నంద్యాల ఐఎంఏ వివిధరంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకున్న మహిళలను పురస్కారాలతో సత్కరించనుంది. ఎపిఎస్ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ రజియాసుల్తానా, నంద్యాల ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీదేవి, రామక్రిష్ణ విద్యాసంస్థల డైరెక్టర్ విజయకుమారి, నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఇంజనీరు, ప్రముఖ కవయిత్రి రత్నలక్ష్మి, సంఘమిత్ర సేవాసంస్థ ద్వారా సేవలందిస్తున్న వెంకటేశ్వరిలను ఈ పురస్కారాల కోసం ఐఎంఏ పురస్కారకమిటీ ఆహ్వానించింది. ఐఎంఏ రాష్ట్రమాజీ అధ్యక్షులు డా.రవికిష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డా.మధుసూదనరావు, కార్యదర్శి డా.పనిల్‌కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళావిభాగం అధ్యక్షురాలు కల్పనలు పురస్కారానికి ఎంపికైన వారిని ప్రకటించారు. కార్

అంగరంగ వైభవంగా.. గంజహళ్లి ఉరుసు

- 2లక్షల మందికి పైగానే ఉరుసులో పాల్గొన్నా భక్తులు

గోనెగండ్ల మార్చి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహత్మ బడేసాహెబ్ ఉరుసు మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ సాగింది. ఉరుసు సందర్భంగా ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దాదాపు 2లక్షల మందికి పైగానే ఉరుసు కార్యక్రమానికి భక్తులు హాజరయ్యరని నిర్వాహకులు తెలుపుతున్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు.

**–మహిళలను ఆకట్టుకున్న మట్టిగాజుల, బొమ్మల దుకాణాలు అంగళ్లు ఃఃః